క్లుప్తంగా

బర్రెలక్క ప్రచారం



గోపాల్‌పేట: ఎంపీ ఎన్నికలు సమీపిస్తుండటంతో నాయకుల ప్రచారాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, వారికి మద్దతుగా కార్యకర్తలు ప్రచారాలు చేశారు. గోపాల్‌పేట మండల కేంద్రంలో స్వతంత్ర ఎంపీ అభ్యర్థి బర్రెలక్క (శిరీష) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న రాజకీయ నాయకులకు ఓటు వేయొద్దని కోరారు. కష్టాలు తెలిసిన తనను గెలిపిస్తే పేదల పక్షాన నిరంతరం పోరాడతానని తెలిపారు.

తాగునీటి ఎద్దడి



అమరచింత: పట్టణంలోని ఒకటో వార్డుతో పాటు పలు వార్డుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో మున్సిపల్ అధికారులు వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. సోర్స్‌బోర్లు సైతం అడుగంటడంతో తాగునీటిని పూర్తి స్థాయిలో అందించలేకపోతున్నామని భావించిన మున్సిపల్ అధికారులు నీటి ఎద్దడి నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం తెలిపారు. ఒకటో వార్డులో మిషన్ భగీరథ ద్వారా కుళాయిలకు తాగునీరు సరఫరా కావడం లేదని, నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి ఉందని అక్కడి ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వాటర్ ట్యాంకర్‌తో తాగునీటిని అందిస్తున్నారు.

అమావాస్య పూజలు



అమరచింత: అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమరచింత పట్టణంలోని శివచౌడేశ్వరి ఆలయం, వేంకటేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు అన్నదానం చేశారు. నాగల్‌కడ్మూర్‌లోని దేవేంద్రచార్యుల మఠంలో భక్తులు అమావాస్య పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు.
ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్న గుట్టపై వెలిసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఉదయం నుంచి గుట్టపై ఉన్న ఆలయంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుట్ట కింది భాగాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ల వద్ద అన్నదానం చేశారు.

కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి



గోపాల్‌పేట: వరి కొనుగోలు కేంద్రంలో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు మండలంలో పొలికెపాడు వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రయ్య మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని విమర్శించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. తేమ 18 శాతం వచ్చినా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షం వస్తే ధాన్యంపై కప్పడానికి టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, గోపాలకృష్ణ, నాగన్న, శాంతన్న, అశోక్‌రెడ్డి, శేషమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కేటీదొడ్డి: మండలంలోని పాగుంట లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య కావడంతో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు.



కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు



పెద్దగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, పక్కన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి



ఆత్మకూర్‌లో కేశం నాగరాజుగౌడ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు



అమ్మాయిపల్లిలో..

సాక్షి, నెట్‌వర్క్: పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని, గ్రామీణ ప్రజల నుంచి అనూయ్య స్పందన వస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, అన్నారు. వారు బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునే వెసలుబాటు ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా భారత్‌జోడో యాత్ర చేసి పేదల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ప్రధాని అయితే వారి సమస్యలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మరోసారి ఓటు వేసి మోసపోవద్దని, వారి పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని దుయ్యబట్టారు. అనంతరం ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యరెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, రవికిరణ్, రొయ్యల రమేష్, గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, తులసీరాజ్, పరమేష్, బాల్యానాయక్, ప్రేమ్‌నాయక్, రేఖ్యానాయక్, గంగిరెడ్డి, కల్వరాల నర్సింహ, అల్వారు వెంకటేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కొత్త కళ్యాణ్‌రావు, చంద్రశేఖర్, ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, కారుపాకుల వెంకట్రాములు, గౌని కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నమ్మి మోసపోవద్దు

ఆత్మకూర్: కాంగ్రెస్, బీజేపీ హామీలను నమ్మొద్దని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ గా కొనసాగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, వైస్‌ఎంపీపీ కోటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్, మండ్ల రామకృష్ణ, కొత్తబోయ శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.
అమరచింత: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజేందర్‌సింగ్ కోరారు. పట్టణంలో బుధవారం బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, నరసింహులుగౌడ్, ఉపాధ్యక్షుడు బాలరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ఏ రాజు, నాగభూషణంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.
చిన్నంబావి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. మండలంలోని దగడపల్లిలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ ఉపాధి కూలీలతో సమావేశమై బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, డేగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
మదనాపురం: మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం అజ్జకొల్లులో జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి, ఎద్దుల లక్ష్మన్న, శాంతమూర్తి, శ్రీనివాసులు, శ్రీనివాస్‌సాగర్, బోయిని రాజు, బోయిన వెంకటన్న, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



అజ్జకొల్లులో..

ఖిల్లాఘనపురం: మాజీ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ సింగిరెడ్డి ప్రత్యూష అన్నారు. బుధవారం ఎంపీపీ కృష్ణానాయక్, మండల సమన్వయ కర్త నందిమళ్ల అశోక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పురేందర్‌రెడ్డితో కలిసి ఆమె మండలంలోని అప్పారెడ్డిపల్లి, అల్లమాయపల్లి, మల్కిమియాన్‌పల్లి, హీర్లతండా తదితర గ్రామాల్లో పర్యటించి ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్‌గౌడ్, చెన్నయ్య, కృష్ణయ్య, పరమేశ్వర్‌గౌడ్, సాయిలు, గంగన్న, శేషయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే అభివృద్ధి సాధ్యం



వనపర్తిలోని నాగమ్మతండాలో మాట్లాడుతున్న సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఆత్మకూర్: ప్రధానమంత్రి మోదీతోనే దేశ రక్షణ, అభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరుతూ బుధవారం ఆత్మకూర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పురఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, అనిల్‌గౌడ్, మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి నాయకులు ఆనంద్, బాలకృష్ణ, సద్దలవెంకట్, శ్యాం, సూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.
పాన్‌గల్: మండలంలోని బండపల్లి, శాగాపూర్, శాగాపూర్‌తండా, చిక్కేపల్లి, కేతేపల్లి గ్రామాల్లో బీజేపీ నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. మరోసారి బీజేపీకి ఓటు వేసి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రోజారమణి, అసెంబ్లీ కోకన్వీనర్ అన్వేష్, వెంకటేష్‌యాదవ్, శివరాంయాదవ్, నాగరాజు, బాలకృష్ణ, రాకేష్‌యాదవ్, తిరుపతయ్య పాల్గొన్నారు.
వీపనగండ్ల: బీజేపీపై కొందరు పనికట్టుకొని చేస్తున్న ఆరోపణలను ఓటు అనే ఆయుధం ద్వార తిప్పికొట్టాలని బీజేపీ రాష్ట్ర మహిళామోర్చ అధికార ప్రతినిధి రోజారమణి అన్నారు. బుధవారం తూంకుంట, సంపత్‌రావుపల్లి, వీపగండ్ల గ్రామాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు, రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాకేష్‌యాదవ్, నారాయణ, నరేష్, విష్ణు, సాయిబాబా, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



తూంకుంటలో రోజారమణి

పెబ్బేరు రూరల్: బీజేపీ గెలిస్తే రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆయన వనపర్తి మండలంలోని నాగమ్మతండాలో స్థానిక నాయకులతో కలిసి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్ చారి, ఎద్దుల దేవేందర్, ఎద్దుల అశోక్, పరమేష్‌నాయక్, సురేష్‌కుమార్, వేణు పాల్గొన్నారు.
రంగాపురంలో..
నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ మద్దతుగా బుదవారం పెబ్బేరు మండలంలోని రంగాపురంలో జిల్లా ఉపాధ్యక్షుడు గౌని వేమారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, మండల ఇన్‌చార్జీ రామన్‌గౌడ్, మాధవరెడ్డి, భగవంతుయాదవ్, నాగరాజు యాదవ్, రాయులు, భరత్, కార్తీక్ పాల్గొన్నారు.

బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లకు గండం



పిన్నంచర్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జిల్లాకార్యదర్శి విజయరాములు



వనపర్తి మార్కెట్‌లో..

అమరచింత/ఆత్మకూర్: బీజేపీ మరోమారు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్ అన్నారు. ఆత్మకూర్ మండలంలోని పిన్నంచర్లలో, అమరచింత మండలంలోని కొంకన్‌వానిపల్లిలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దుతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని, రూ.7లక్షల కోట్లు అప్పు ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహయ కార్యదర్శి శ్రీహరి, సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోషా, మండల కార్యదర్శి రాబర్ట్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, రవీందర్, కుతూబ్, నర్సింహశెట్టి, మల్లేష్, ఖాజపీర్, రఫీఖ్, లక్ష్మీనారాయణ శెట్టి, మల్లేష్, వెంకటేష్, అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలేష్, వెంకటేష్, వెంకటన్న, కురుమూర్తి పాల్గొన్నారు.
సీపీఎం ఆధ్వర్యంలో..
మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి, మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, చంటి, రమేష్, కాకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.
మదనాపురం: పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటు వేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ కోరారు. బుధవారం మదనాపురం మండల కేంద్రంలో హమాలీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్‌డీఏ కూటమికి ఈ ఎన్నికల్లో గతిన బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో నాగరాజు, మన్నెం, వెంకటస్వామి, సవరయ్య, రమేష్, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.
పెబ్బేరు రూరల్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజనగరం వడ్డేగేరిలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, రమేష్, నాగన్న, చిన్నయ్య, వెంకటయ్య, బాలస్వామి, నర్సమ్మ, వెంటకటేశ్వరమ్మ పాల్గొన్నారు.
చిన్నంబావి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లురవిని గెలిపించాలని సీపీఎం నాయకులు మండలంలోని దగడపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి రాజేందర్, వెంకటస్వామి, రాముడు, అల్లెన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వీపనగండ్ల: మండలంలోని సంగినేనిపల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన వడ్డె నర్సింహ కుటుంబానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచన మేరకు తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేసినట్లు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు డా.ఇంద్రకంటి వెంకటేష్ తెలిపారు.కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు విశాల మోహన్, చిన్నారెడ్డి, ధనుంజయుడు, కురుమయ్య, నాగరాజు, రాముడు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.
పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని చెలిమిల్ల గ్రామానికి చెందిన శంకర్ పెబ్బేరు మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా ఉద్యోగం చేస్తూ కొంత కాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. ఆయనతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుల బృందం విషయం తెలుసుకొని బుధవారం గ్రామంలో శంకర్‌ను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో బాలరాజు, వీరబోజచారి, నాగేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్, చందన్‌కుమార్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్ ఉన్నారు.

పరామర్శ

వనపర్తి టౌన్: పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నందకిషోర్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విసయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతదేహానికి బుధవారం నివాళులర్పించారు. నందకిషోర్ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ సత్యంసాగర్, నాయకులు లక్కాకుల సతీష్, ఎల్‌ఐసీ కృష్ణ, రవి యాదవ్, కృష్ణ బాబు, బొంబాయి మన్నెంకొండ, సత్యశీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి పని దినాలు పెంచాలి

కోడేరు: ఉపాధిహామీ కూలీలకు పనిదినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎత్తంలో నడుస్తున్న ఉపాధిహామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి ప్రతి రోజు కూలీకి రూ. 600 ఇవ్వాలని డిమాండ్ అనంతరం ఉపాధి హామీ సంఘం సభ్యత్వం నిర్వహించి గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా వెంకట్, కార్యదర్శి భారతి, ఉపాధ్యక్షుడిగా మహేష్, రాములు, కమలమ్మ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఓటు హక్కుపై అవగాహన

పెంట్లవెల్లి: మండలంలోని సింగవరంలో బుధవారం ఉపాధికూలీలకు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపీడీఓ సిబ్బంది ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీఓ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమన్నారు. ప్రతి ఒక్కరు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పిస్తామని కోరారు. కార్యక్రమంలో మోహన్‌కృష్ణ, రమేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల స్టేజీ సమీపంలో అధికారులు బుధవారం ఎమ్మెల్యే విజయుడు వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కారును పార్లమెంట్ ఎన్నికల ఫ్లెయింగ్ స్క్వార్డ్ అధికారులు తనిఖీ నిర్వహించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులకు సహకరించారు. ప్రజలతో పాటుగా ప్రజా ప్రతినిధులు ఒక్కటేనని, ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకుసాగాలి

కొల్లాపూర్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ సూచించారు. బుధవారం కళాశాలలో మూడో సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. జూనియర్ విద్యార్థులు వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు.